# సుధా - మధూ

"పట్లాడిన ముసలిది ... పచ్చెళ్లను సవరించినట్లు..."'

'ఏం ఆమాత్రం అందంగాకూడా లేనా?'

'అహా! ఇద్దరు పిల్లల తండ్రీ - తల్లుల మర్యాదం...ఇంకెందుకే పోకులంట?'

'మా అమ్మ నాన్నా వస్తున్నారని ఉత్తరం వచ్చింది. తెల్లచీర, కెంపురంగు రవిక, అంటే మా నాన్నకు ఎంతో ఇష్టం.'

'దంపేవుపో! ఉత్తరం నా అడ్రసుకు రాలేదా? డైరెక్టుగా రాణీగారిపేరనే వచ్చిందా?'

'అంత రహస్యాలు ఏమీ లేవు లెండి! సంపాదిస్తున్నది, మీరేగా?'

'అయితే, నీవు పోషింపవచ్చు, ఏదన్నా ఉద్యోగంచేస్తే, ఉత్తరం నీ అడ్రసుకే వస్తుందా? ఈ హడావుడిలో బిల్లులో వీళ్లను ఆగుకోనేదెలా? లేవు శాలరీకూడా రాలేదు! వూళ్లో అప్పులు జాస్తి అయినాయి!'

పుష్కలంగా పైసా లున్నాయని జీతాలువచ్చిన మొదటి తారీకున అన్నారూ? మీ సర్వీసంతా, ఇంతేగా?'

'నా సర్వీసు తగలడిరి రేపు అక్టోబరుకు నాలుగేళ్ళు వస్తాయి అసలు, ఇంతకూ గత్యంతరం ఏమిటే....ఊబిలో చిక్కినట్లుంది. నా వ్యవహారం...!

'అమ్మాయి-అల్లుడూ ఉద్యోగ గిరిలో ఉండగా, మనల్ని చూద్దామని, మాఅమ్మకు ఎంతకాలంనుంచో, ఆపేక్ష!'

'అయితే, నీవు ఉద్యోగం చేస్తున్నట్లే భావిస్తున్నావా? హతోస్మి!'

'అది కాదండి...మా అమ్మ అంటూ వుండేది ... అమ్మాయికి కంకిపాడులో ఉద్యోగముని...ఆమె ప్రాణానికి, మీరు ఉద్యోగం చేస్తున్నా, నేను చేస్తున్నట్లే వుండేది... నేనూ వెలగపెట్టానుగా చదువు. నేను నౌకరీ చేస్తూవుంటే, నా నవుకర్లు, పార్టీలు సలాములు చేస్తూ వుంటే, చూసి, గర్వించి, సంతోషిద్దామని ఆమెకి ఎన్నాళ్ళనుంచో కోరిక!'

'ఇప్పుడు కర్తవ్యం ఏమిటే?'

'ఏముందీ, వెంకటాయమ్మ కొంపలో, పెచ్చాలూ, బియ్యం తెండి!'

'ఆ! అలా దారికిరా. అంతేగాని, మా అమ్మకు నాన్నకు చేసినట్లు చెయ్యమనవుగా? ఏముందీ, ఆడబుద్ధి అపరబుద్ధి అన్నారు జుట్టు నెరిసినవాళ్లు...యిప్పుడు బాగా బోధపడింది. బాగా గుర్తుకు తెచ్చుకో...మూడేళ్ల క్రితం ..నాకు ఉద్యోగంఅయినక్రొత్తలో, నందిగామలో .........'

## 2

"మే, పదిహేనో తారీకున, మా అమ్మా నాన్నా నందిగామ వచ్చారు. ఉదయం తొమ్మిదిగంటలకి బస్సులో వచ్చారు. నేనువెళ్లి స్టాండింపుగగర్నుంచి వాళ్లనుతీసుకుని వచ్చాను. బండీ ఇంటిముందు ఆగింది. నీవు ఉదయం కాఫీ ఫలహారాలు సేవించి, ఆరోగ్యంగా ఉన్నదానివల్లా, చటుక్కున కుడిచేతి వేలు తెగోసుకున్నావు....కుడి కాలులో సీసాపెంకు విరిగి, బాధపడుతున్నావు...దానిలోని పరమరహస్యం పరమేశ్వరునికే ఎరుక! ఆ లోగుట్టు పెరుమాళ్లకే ఎరుక!

### దివాకరుని వెంకటేశ్వర్లు


"రామ రామ!"

"ఉస్ వుండూ! వృద్ధులయిన మా అమ్మానాన్న కొత్త రెండు రోజులపాటు, మన కాపురం చూద్దామని వచ్చారు. ఇదేమిటని అడిగితే, ఖర్మ మిట్లా కాలింది...ఇంకా నయం లేచిన వేళావిశేషం బాగుంది. అజాగ్రత్తగా వుంటే, సాంతం కాసూ చేసులు పోయేవి, అన్నావు. అమ్మ మాసి జాలి పడింది. నీవు కొరకొర చూశావు. అమ్మ వంటప్రయత్నంమీద నూతిదగ్గరకు వెళ్లింది. నీవు పోయి మంచంమీద పడుకున్నావు...

"ఉప్పూరాచిప్ప ఎక్కడుందే, సుధా! అని అమ్మ అడిగితే, ఉప్పు ఉందో లేదోనని సణిగావు. పాత ఉప్పుజాడీ చూపించావు. దానిలో, నవటాకు ఉప్పన్నా లేదుట. మిర్చి ఎక్కడంటే, మిర్చికూడ అయిపోయినట్లుంది...ఏమోనండీ, ప్రతిదీ అయిపోయిందని చెప్పటమూను, నా చేతుల్లో డబ్బు లయిపోయినాయని వారు సమాధానం చెప్పటమూను. ఆ వస్తువ వచ్చేటప్పటికి అరుయుగాలు పడుతుంది...ఎంతజీతంవస్తే నేం, రెండో తారీకుకల్లా, ఇల్లు అయ్యవార్ల నట్టిల్లులా ఉంటుంది...నా నాంతాడు తాకట్టు పెట్టారు; దాన్ని విడిపించుకరమ్మని అర్నెల్లనుంచి నెత్తీనోరూ బాదుకుంటున్నా నన్నమాటేగాని, నా మాట పసేమి రా ఖాతరు చెయ్యరాయిరి. ఆ నాంతాడు వుందో, సాంతం తెగనమ్మారో, తెలియటంలే!...చెప్పకుంటే సిగ్గుచేటుగాని, ఇంట్లో కొత్తయిదిలేదు, అదిలేదు, అవీ, తెండి, ఇది పట్టుకరండి అంటే, వూహూ దుమ్మెత్తిపోస్తారు. సంసారం చెయ్యను సన్యాసం స్వీకరిస్తా నంటారు...పిల్లలు పోట్లాడినట్టే, అన్నావు.

అమ్మ ఇది వినలేక, నాన్నదగ్గరకు వెళ్ళి; "అబ్బాయిగారి వ్యవహారం ఏం బాగాలేదు ఎనభై రూపాయిల జీతం...వాడూ, అదీ, పిల్లాడు, పూలరంగడిలా కాపురం చెయ్యాల్సింది...పోనీ, మన మొహాన ఇంత పడేస్తున్నాడా అంటే, అదీ శ్రీరామరక్ష! ఇంతవరకూ కాని డబ్బు పంప ఎరగడు. వాళ్ల పటం వాళ్ల నెత్తిన కొట్టుకుంటారు. నా ఖర్మ యిట్లా కాలింది! ఏదో నాలుగు రోజుల పాటు రెస్టుగా కొడుకూ, కోడలు దగ్గరుందామని వస్తే—రామేశ్వరం పోయినా, శనేశ్వరం తప్పదన్నట్లు—ఆవిడగారికి కాళ్లూ చేతులు పడిపోయిరి. నేను సుఖపడే యోగ్యతలేదు...సాయంత్రం అయిదు గంటల బస్సు ఎక్కుదాం పదండి...నా జీవితం యిలా హరి అనాల్సిందేను! అని నాన్న దగ్గర వాపోయింది.

"నాన్న నా దగ్గరికి వచ్చి ఏరా రఘూ! కాపరం చేయటం లక్షణంగానే వున్నట్లున్నదే! ఏం బ్రతుకులురా ఇవి! యింట్లోకి కావలసినవన్నా పడేస్తే, ఆ పైన ఏ బంగారం తినకపోయినా, యింత పచ్చిపులుసన్నా కాచుకు తెల్లార్చవచ్చుగా! నాంతాళ్ళూ, చామంతి పూలూనూ తాకట్టు పెట్టేది



## ★ సుధా - మధూ ★

ఫూల్!" అని ఇంకా ఏమిటేమిటో అం టోంటే, నేను గబగబా నీదగ్గరకువచ్చాను.

"ఇంటి అద్దె నాల్గునెల్లది యివ్వాలత్తయ్యా! ఇంటి యజమాని ప్రతిరోజూ వస్తుంటాడు...ఇవ్వాళ వచ్చే వేళయింది...ఆయనకు ఇదిగో, యీ పూట, సాయంత్రం రమ్మంటారు...ఆయన ఓ పట్టాన మంచివారే...ఇంకోళ్ళు యింకోళ్ళయితే, చెంబు తప్పేలా బయట వేస్తారు...మీకు తెలుసో లేదోను! అద్దె సవ్యంగా యివ్వకపోతే ఎలాగు చెప్పం డత్తయ్యా...పాలదానికి మూడ్నెల్లది, నిన్న యిచ్చాం...అది మంచిది కనుక ఊరుకుంది ... ప్రతీది ఇంతే...అదేమంటే, యన్.జి.వో.ని అంటారు..." అని ఇంకా యేమిటో చెప్పతున్నావు... నేను ప్రవేశించగానే, అమ్మ కళ్ళనీళ్లు తుడుచుకుంటూ అక్కణ్ణించే వెళ్ళిపోయింది...

"ఏమిటి సుధా! నీకేమన్నా మతిపోయిందా? ఏమిటి ఈ పిచ్చివాగుడు!" అంటే నన్ను నువ్వు మంచం మీద కూర్చోమని సంజ్ఞ చేశావు.

"మీ అమ్మా, నాన్నా యిక్కడ తిష్ఠ వేసేందుకు వచ్చారు...రేపు నెల ఇన్నూ రెన్నూ ఒకటి కట్టాలి...బట్టల దుకాణంలో ఆరవై రూపాయల అప్పు ఉండిపోయింది.. ఈ నెలలో పాలూ పెరుగులు ఎక్కువవాడేం..."

"అవుతే..."

"అబ్బా వింటురూ! ఇన్ని వున్నాయూ? మర్రాడు వసున్నాడని నూట్లు కుట్టిస్తానన్నారా? ఎంతకాలం అమ్మకీ, నాన్నకీ పెట్టితే, మనం బాగుపడ్డటేను!..."

ఉష్...వాళ్లు యివ్వాళ ఉదయం వచ్చి సాయంత్రం వెళ్తానంటున్నారు. ఎవరన్నా వింటే, నోటో వుమ్మేయరూటే..."

"ఆఁ! మనమేమన్నా కిమలా దామా? సంసారంలో 'ఎకనమీ' తెలియకుండా, ఎలాగండి మీతో వేగడ? ... పోతే పోనివ్వండి...నాకు యిష్టం లేదు. ఈ ఋణాలు ఎలా తీరుతాయో, ఏమోను...నాం తాలు చేయమని ఆర్డరు యిచ్చారు గదా, తీరా ఇప్పుడు వద్దంటే, బాగుంటుందా?

"ఔనుగాని, నాంతాడు తాకట్టు పెట్టామని చెప్పావుటగా?"

"చెప్పరు మరి! ఇల్లు ఒకప్రక్కన గుల్ల అయిపోయేట్టు వుంది—సరదాపడి సెలవు పెట్టుకుంటే, ఎన్ని మాటలన్నారు? ఇవన్నీ గుర్తుండవండీ ఎందుకు వుంటాయి? అబ్బ వాగలేకుండా వున్నాను...పోనిస్తురూ... ఇలా కాలూ చెయి పడిపోయిన దానిలా వుండి వాళ్ల చేత చాకిరీ చెయించుకుంటే తీరా నే నేవరకొంపనడతానో...ఏఖర్మ రాసిపెట్టి వుందో! నాకు భయంగా వుంది..."

నేను లేచివచ్చాను. నాన్న ఉత్తరీయం వేసుకున్నారు. అమ్మ, చీరలు, సంచీలో పెట్టింది...

"వెళ్ళొస్తాముగా మధూ!" అని నాన్న చెప్పారు.


దేశ ప్రజలలో

నూటికి 98.34 మంది లోధ్ర

సంగతి విన్నారు

LODHRA

+000000000

—0౦

వాడినవారిలో నూటికి 58.06 మంది అన్నదిది:

★ "చాలా మంచిది"

★ "బహు దొడ్డది"

★ "మంచి గుణమిస్తుంది"

★ పూర్తిగా సంతృప్తికరమైనది"

స్త్రీలకు వరప్రసాదం లోధ్ర

కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-14




Grant Ms/KK/1

ఆంధ్రరాష్ట్రమునకు ఏజెంట్లు : సీతారామ్ జనరల్ స్టోర్సు, మెయిన్‌రోడ్, విజయవాడ.

"ఇంకో నాల్గురోజులుండి వెళ్లురుగాని.. ప్రొద్దుటేగా వస్తా..." అని నేననే టప్పటికి, ఆపలుకు సీహ్యాదియానికి బందరుఘీరంగిలా వినిపించింది...అమ్మ ఆహోహాలా చూసింది...

ఇద్దరూ ప్రయాణమైనారు...

"జాగ్రత్త... పెసరపప్పు వేసుకోకు" అన్నాడు నాన్న నిమ్మ చూసి...

"పెసరపప్పు లేదు...మినపపప్పు లేదు అవేం తీసుకురాకరా!"

అమ్మ యీసడింపుగా మాట్లాడింది.

నందిగామ టపా బస్. నాలుగున్నరకు బయలుదేరుతోంటే, అమ్మ, నాన్న దాంట్లో ఎక్కారు...ఇంటికి వచ్చాను.

"కెంపురంగు రవిక...తెల్లని చీరతో... తయారయ్యావ్!"

# 3

జట్కా వాకిట్లో ఆగింది...అత్తగారు, మామయ్య మహారాజా...సరోజ దిగారు. బావమరిది కూడా వస్తున్నాడట. అయితే ఎప్పుడు వచ్చేదీ తెలియలా.

సుధ సంతోషసుధావాహినిలో తేలియాడుతోంది.

సుధ నూతి దగ్గరకు వెళ్ళి, మధును రమ్మన్నట్లు అదోక పోజులో సంజ్ఞ చేసింది. వెళ్లాడు...'బజారుకు వెళ్లి ఓడజను రసాలు ...ఓ అరడజను ఇమాయితీలు తెండి...మా అమ్మ అప్పుడే వెళ్తా నంటోంది..." సుధ అంది. మధు ఆమాటలు నమ్మలేకపోయాడు. బావమరిది కూడా వస్తున్నాడని చెప్పిన ఆవిడ తీరా అతను కూడా రాకండా వెళ్తుందా...వీళు తన ఎముకలు కరకరా నమిలేట్లు వున్నారు...

"సరేలే! వుండటంయిష్టం లేకపోతే, ఏం చేస్తాం...వెళ్లితే వెళ్లమను...పోయేవాళ్లను కాళ్లు పుచ్చుకుని వుండమనటం కూడా అంత భావ్యం కాదు! అంతకాడికి రసాలు ...ఇమాయితీలు...ద్రాక్షలూ దేనికీ" సుధ కంగారు పడింది.

"జమానుతో సినిమా హాలుకు కబురు పంపండి..."

"ఇవ్వాళ మేనేజరు లేడ్లే వుంది!" ఆ మాటకు సుధ కళ్లు మంటలు పుట్టి, నీళ్లు వరదగట్టులా పడసాగాయి. ఇంట్లోకి వచ్చేసింది. "సినిమాలు ఏమేమి ఉన్నాయి? 'సంతోషం' వచ్చినట్లు వుందే..." పాపం అత్తగారు కూడా సినిమా పిచ్చిలో వుంది.

"ఆఁ! ఏం సినిమాలో, ఏం సినిమా లోకమోను! ఇక్కడి ప్రాజక్టరు బాగుండదండీ. లైటింగు అసలే వుండదు...ఫిల్ము పుటికి-పుటికిన నిమిషనిమిషానికి తెగుతుంది. ఏడున్నరకు మొదలు పెడితే, ఒంటిగంటకు యింటికి వచ్చినా వచ్చినట్లేను! ఆ కుర్చీల నిండా నలులూ-చీంబోతులున్నూ..." మధు అంగుకుని వుపన్యాసంతో బెదాయించాడు.

సుధ ఆశ్చర్యంతో మధువంక చూసింది. ...మధును సుధ లోపలికి పిలిచి...

"మీకు గుడ్‌మార్నింగ్ సార్! ఈసారి మీ అమ్మా. నాన్న వస్తే..."

"మళ్లా కథ ప్రారంభిద్దామా...ఈసారికి యీ కథ కూడా ట్రాజడీని చేస్తే మళ్ళా ఆపై కథ కామెడీ చేద్దాం..."

"అయితే నా మాట వినరన్నమాటేగా..."

"ఎందుకు వినాలీ అంట?' సుధ ధుమధుమ లాడుతూ యింట్లోకి వెళ్లింది.

"అమ్మా సినిమా మేనేజరు యివ్వాళ లేరట...రేపు వెళ్దాం సినిమాకు..." అంది కూతురు. అంతవరకు సినిమాలకు వూరికే నే వెళ్తుంది...అని అనుకుంది ఆ మాతృహృదయం.

"ఒక రూపాయి యిస్తారూ...సేమ్యాలు కిస్‌మిస్-పచ్చకర్పూరం తెప్పించాలి."

సుధ అడిగింది బిక్కు బిక్కుమంటూను. తన దగ్గర నిల్చవున్న పైకం హరించిపోగా...

"భావుమ్మగారు మనకి రూపాయి ఇవ్వాలని చెప్పినట్లున్నావు...నా దగ్గర రూపాయి వుంటే, ఆంజనేయశర్మ-ఎప్పుడూ అడగని వాడు-అవసరం అంటే ఇచ్చేసివచ్చా!"

"మీరు అప్పులు కూడా యిస్తున్నారూ? అంతమాత్రం వుంటే యింక లేనిదేముంది." సుధకు కోపం వచ్చింది.

"కొంచెంసేపు మావాళ్లతో మాట్లాడండీ. అలా ఎడం ఎడంగా మాటా-పలుకూ లేకుండావుంటే ఏమన్నా అనుకుంటారు". మధు తన తల్లి తండ్రులతో మాట్లాడటం లేదని గమనించి చెప్పలేక చెప్పలేక చెప్పింది

"నాలుకమీద పూతపూసినట్లుంది... నోరు తెరవనివ్వటంలేదు! దూడూ! నోటి వెంట ఎలా నీళ్లు కారుతున్నాయోను... అసలు నీతో మాట్లాడేప్పటికే..."

సుధ యింక మాట్లాడలేదు. ఎదురుగ్గా వున్న సీతారాముల పటానికి నమస్కరించింది.

మధు, రంగంలోకి దిగాడు...కంది పచ్చడి నూరుతున్న సుధ దగ్గరకు వచ్చి,

"సుధా, రేపు యిన్సూరెన్సు కట్టాలి. లేకపోతే లాప్స్ అయిపోతుంది. మూడు నెల్లనించీ పూరుకున్నాము. లేకపోతే, నీ గాజుల జత యివ్వు. అన్నింటికీ పనికి వస్తుంది."

ఈ మాట వినేప్పటికి, మధు చూస్తున్నంతలో, కందిపచ్చడి నలిగిపోయింది.

"లాప్స్ అయితే అవనివ్వండి....అన్నీ వుద్ధరించబడ్డాయి కనుక, యిది అఘోరించిందని బాధ పడటానికి...ఇంటికి మా అమ్మా నాన్నా వస్తే గాజుల జత యివ్వమంటారూ?"

"లేకపోతే, వెండికందం తీసికొని వెళ్ళనా?"

"నాఖర్మ! ఎవరినని ఏంలాభం...ఇవ్వాళ గుర్తుకొచ్చిందా యిన్సూరెన్సు సంగతి!"

"మరి ఏం చెయ్యమంటావు? చిల్లర బాకీలూ అలాగే వున్నాయి."

ఈ రెండు రోజులూ ఆగండి...లేకపోతే కృష్ణని అడగండి. ఒక యాభైసర్దుతాడేమోను."

"వాడు నిన్న నన్ను అడిగాడు...చేత్తో నన్నా లేదండా మనుకుని చివరకు నోటితోనే లేవన్నాను"

"వుప్పు చాలిందో లేదో చూడండి."

"అబ్బ కషాయం...అంత వేశావే, డబల్ డోసు!"

"అయ్యో నా మతి కాలిపోనూ. వుప్పు వేసినట్లే వున్నాను...మళ్ళా కాలపెటాను


రవిటాయిలెట్స్- అందముకు, వర్చస్సుకు




రవి గ్లిసరిన్ సోప్:- అన్ని కాలములలో, ముఖ్యముగా వేసవి కాలములలో వాడదగినది. శరీరమును మృదువుగను, కాంతిగను ఉంచును.

రవి వెజిటబుల్ హేరాయిల్: శిరోజములను వినారముగా పెంపొందించును. దాని చక్కని సున్నితమైన సువాసన అందరికి ఆనందము కలుగచేయును.

రవి స్నో:- ముఖవర్చస్సును కాపాడి, విలాసమును పెంపొందించును.

సోల్ ఏజెంట్లు: ది న్యూ స్టార్ & కో.,
10, వైద్యనాథ మొదలి వీధి, తండియార్పేట, మద్రాసు-21.

# ★ సుధా - మధూ ★

కాబోలు! మీ కొక సలాం చేస్తాగాని, కాసేపు ఆగిరండి మాట్లాడుతాను..."

ఇంక మాట్లాడేందుకు రాచకార్యా లేమున్నాయి? గాజులజత తీసి యివ్వు!" మధు లేచి వెనక్కి తిరిగేప్పటికి.

"ఇంకా కాలేదటే!" అంటూ అత్తగారు వచ్చింది. మధు నాలుక కొరుక్కుని అక్కణ్ణించి లేచివచ్చాడు.

"అల్లుడు గాజులజత అంటా డేమిటే! డబ్బుకు యిబ్బందిగా వుందేమిటి? పోనీ, అంత అవసరంగా వుంటే, వుత్తరంరాస్తే... డబ్బు పంపేవారుగా?"

"పంపినా అంతే కాలపెట్టినా అంతే! దిక్కుమాలిన కాపరం...వేగలేకుండా వున్నానే!" విసుగ్గా సుధ అంది. తల్లి అక్కడినుంచి వెళ్ళి, భర్త దగ్గర కూర్చుంది.

"కృష్ణగాలి చల్లగా వస్తోంది. అల్లుడిగారి యిలు మహా బాగా వుంది!"

"ఆఁ! అన్నీ బాగానే వున్నాయి... అలుడి సంసారమే బాగుండలా."

"ఏం?"

"జీతమంతా ఏంచేస్తున్నాడో...ఏం సంపాదనో చూడండి...చటుబండలయిన సంపాదన...రెండో తారీఖుగదా, నిన్నను వస్తిమి. ఇవ్వాళనే మొదలా?"

"ఏం, ఏం జరిగింది?"

"నా బొంద! నా శ్రాద్ధం! అదేగాబోలు. ప్రొద్దుట మనం వచ్చిం దగ్గర్నుంచీ, నేను పరీక్షగా చూస్తున్నా."

"దేన్ని?"

"దేన్నేమిటి...అలుడిగారి ముఖారవిందాన్ని! తుమ్మలలో ప్రొద్దూకినట్టే... ఇప్పటికి తేలింది. అయ్యగారి చేతిలో, కాని డబ్బు లేదుట. వూళ్ళో ఒక్క పైసా అన్నా అప్పు తేలేట్ట! అమ్మాయి గాజుల జత యిస్తే, అత్తమామలకు సుష్టుగా పెడతాట్ట!"

"ఎంత ఘోరం!"

"అంగుకనే యీ పాపకర్మ మనం చూడావద్దూ ... ఉండనూ వద్దు ...

ఎంత పెట్టినా అంతే. అల్లుళ్ళకు మేలు లేదు...బూడిదలో పోసిన పన్నీరు. విన్నారు కాదు...రేపు ఫస్టు బస్‌కి ప్రయాణమువుదాం!"

"రికైరయ్యామగా...ఆ వూళ్ళో ఏం చేసేది...ఇక్కడ హాయిగా చల్లటి గాలి పీలుస్తూ, కృష్ణారామా అనుకుంటూ..."

"మీ కృష్ణా - రామా బంగారం కానూ ఒక్క పూటన్నా యిహ వుండవద్దు. శుక్రవారం పూటా, అమ్మాయి గాజులు తీసుందేమోను!"

"ఒక పదివే నివ్వనా?"

"ఏడ్చినట్లే వుంది. మరిఛార్జీలు! అయినా ఖర్చుచేసే వాళకు పదిగాదుగదా, వెయ్యి యిచ్చినా, వుంటాయా దస్తాయా? ఈ సారి వాళ్లు పద్ధుగా వున్నప్పుడు వదాం రండి!"

"ఇప్పుడు కొంచం పండు రంధలో వున్నారా?"

"మీరొహరు శకున పక్షి మాటలు! నోరు మూసుకుని పండుకోండి!"

ఆపూటకి వాళ్ళకి అన్నం సహించనే లేదు.

"రేపు వుదయం వెళ్తామోయ్ మధూ! గేదె మొన్ననే, యీనింది. దాని పోషణ పాలేరు సరిగ్గా చూడడు. ఈసారి మళ్ళా వస్తాంలే, సుధా!" వక్కలు వేసుకొంటూ మామగారు అన్నాడు.

"నాన్నా, సరోజ వుంటుంది వుండ నివ్వండి!" సుధ అంది.

"అది లేకుండా నాకు తోచదమ్మా! యీ సారి వస్తే, వుంచుతాలే..."

సుధ కాదన లేకపోయింది.

"రేపు ఉదయం వెళ్తామోయ్! మీ సంసారంచూడు చక్కగావుంది...ఇంకాస్త శ్రద్ధ వహిస్తే పైకి వస్తారు" అన్నాడు. సుధ తలవంచుకుంది. మధు చిన్న చిరునవ్వు నవ్వాడు.

"అదంతా సుధలో వుంది. సుధ జాగ్రత్త వహిస్తే బాగానే వుంటుంది...అయినా ఆడదాని చేతి అరం! వచ్చిన జీతం సుధకు యిస్తూ వుంటాను...ఆపైని దాని యిష్టం" సుధ తీక్షణంగా మధువంక చూసింది...

ఆ మర్నాడు సుధ తల్లిదండ్రులు ప్రయాణమై వెళ్ళారు!

ఆమర్నాడు మధు సుధనిచూసి నవ్వాడు. క్రితం రోజల్లా మాట్లాడలేదు. సుధకు కొంచెం కష్టంవేసింది. అసలేదిగాలుగా వుంటే, యీయన నవ్వటం దేనికని.

"నూటికోనాడు చూద్దాంగదా అని వచ్చారు. కళ్లలో నిప్పులు పోసుకున్నారు"

"కోపగించుకోకు!" ఇదిగో రెండు వందలూను. మొన్నను అనుకున్న పైకం వచ్చింది చీటీ డబ్బు!...రేపు వుదయం టెలిగ్రాములు యిస్తున్నా!" అమర్నాడు, మీఅమ్మాయికి చాలా సుస్తీగా వుందని అత్తమామల్ని రమ్మనిమనీ, తనకు చాలా సీరియస్‌గా వుందని తల్లి దండ్రులకూ టెలిగ్రాంలు యిచ్చాడు—మధు.

మందీ మార్బలంతో, యిరుపైపుల వాళూ ఒక్క పర్యాయం వచ్చారు. చూసి ఆశ్చర్యపోయారు.

"పాప పరిహారార్థం ... ఇదివరకు మేం చేసిన కొంటెపనులకు ప్రాయశ్చిత్తంగా, మీరంతా, యిక్కడ ఓ వారంరోజులుండి మా అపూర్వ దంపతుల్ని ప్రతి పూటా ఆశీర్వదించాలి...ప్రొద్దూకింది లెండి సినిమాకు వెళ్దాం!" అన్నాడు మధు. అంతా పకపక నవ్వారు!

★


పంచతంత్రం

బొమ్మల కథల పుస్తకం

మొదటి భాగం

(మిత్రభేదం, మిత్రలాభం)

కర్త: కీ॥ శే॥

విశ్వాత్ముల నరసింహమూర్తి

వెల: రూ. 1-8-0

కింధ్రగ్రంథమాల, మద్రాసు -1






కుటుంబ నియంత్రణం

గర్భ నిరోధకానికి స్త్రీలు సేవింపదగిన ఔషధము

"స్పెక్ టేబ్‌లెట్స్" (రిజిష్టర్డ్) గర్భము రాకుండేందుకు తేలికగా నోటిలో వేసికొని మింగే మందని తెలుపుటకు మేము చాల సంతసించుచున్నాము.

12 రోజులు మందు పుచ్చుకొంటే గర్భధారణ కాకుండచేయును. ఇండియాలోను, విదేశాలలోను ఈమందు వాడినవారు అయాచితంగా అనేక యోగ్యతాపత్రములను పంపియున్నారు 24 మాత్రలగల పూర్తికోర్సుకు ప్యాకెట్టురు. 12/-లు వి పి పి. అదనము. ప్రతిచోటా దొరకును.

సీను అండ్ కంపెనీ, 28, B తాండవరాయ గ్రామణి వీధి, తండయారుపేట, మద్రా - 21.

Advt. Permitted under G. O. Ms. No. 1121, Health.